# KEY FOR WORKBOOK

**Note : WORKBOOK** లోని అన్ని పాఠాల వ్యాకరణాంశాలకు జవాబులు అందిస్తున్నాం.

## పద్యభాగం

## 1. మాతృవేదన

**అ. పర్యాయపదాలు :**

1. కుమారుడు, పుత్రుడు, కొడుకు
2. వృక్షం, చెట్టు, మహీరుహం
3. అగ్ని, నిప్పు, చిచ్చు
4. రంధ్రం, కన్నం, బొరియ

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. వాయువు సారథిగా కలవాడు (అగ్ని)
2. హోమద్రవ్యాన్ని భుజించువాడు (అగ్ని)
3. హోమద్రవ్యమును మోసుకొని పోవువాడు (అగ్ని)
4. పున్నామ నరకము నుండి రక్షించువాడు (కుమారుడు)

**ఇ. అర్థాలు :**

1. తండ్రి
2. ఆలోచింపక
3. రంధ్రం
4. కష్టము

**ఈ. నానార్థాలు :**

1. బలం, సాధ్యం, సామర్థ్యము
2. పని, విధం, పూజ
3. ధాత, కాలం, ఆజ్ఞ
4. ఆకాశం, దుర్లభం, స్వర్గము

**ఉ. సమాస పదాలు :**

1. బ్రహ్మవిత్తములు
2. చంచలాత్ములు
3. ప్రళయాగ్ని
4. మధ్యాహ్నం

**ఊ. సంధి కార్యాలు :**

1. ప్రళయ + అగ్ని = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనపుడు వాని దీర్ఘములు ఏకాదేశమగును.

2. ఇట్లు + అనియె = ఉకార సంధి

   **సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి యగును.

3. మహా + ఉత్సాహుండు = గుణసంధి

   **సూత్రం :** అకారమునకు ఇ, ఉ, ఋలు పరమైనప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఆదేశమగును.

**ఋ. వికృతి రూపాలు :**

1. అగ్గి
2. కర్జము

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. పుణ్యము
2. శిఖ

**ఎ. పద్యలక్షణం – కందం :**

1. నాలుగు పాదాలుంటాయి.
2. చతుర్మాత్రా గణాలను వాడాలి.
3. 1–3 పాదాలలో మూడేసి గణాలు, 2–4 పాదాలలో ఐదేసి గణాలుండును.
4. 2–4 పాదాల చివర అక్షరం గురువు ఉండాలి.
5. ఆరవ గణం నల గాని 'జ' గణం గాని అయి ఉండాలి.
6. బేసిగా జగణం ఉండరాదు.
7. 2–4 పాదాల్లో 1–4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి.
8. ప్రాస నియమం ఉంది.

**ఏ. అలంకార లక్షణం – ఉపమాలంకారం :**

ఉపమాన ఉపమేయాలకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పినట్లయితే. దాన్ని 'ఉపమాలంకారం' అని అంటారు.

**ఐ. ఆధునిక వచనంలోకి మార్చుట :**

1. మా మీద మోహం విడిచి వెళ్ళు.
2. ఇక్కడే ఉన్నట్లయితే అగ్ని భయం సందేహమే.
3. ప్రాణభయంతో గగనానికి ఎగిరిపోయింది.

# 2. జడివాన

**అ. పర్యాయపదాలు :**

1. గాలి, వాయువు, పవనం
2. గుంపు, బృందం, సముదాయం
3. సూర్యుడు, రవి, ఆదిత్యుడు
4. సముద్రం, సాగరం, అంభోధి

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. నీటిని ధరించునది (మేఘం)
2. దారి కనిపించక ఇందు మొరపెట్టుదురు (చీకటి)
3. దీనియందు నీరు బంధించబడును (మేఘం)
4. భూమి మీద మొలచునది (చెట్టు)

**ఇ. అర్థాలు :**

1. ఆడఏనుగు
2. ఆకాశము
3. మహావర్షం
4. గాలి

**ఈ. నానార్థాలు :**

1. చేపలు పట్టే సాధనం, కామము
2. భూమి, విరివియైనది, నల్ల జీలకఱ్ఱ
3. సింహము, ఒక వానరుడు, గుఱ్ఱము
4. జింక, కస్తూరి, పశువు

**ఉ. సమాస పదాలు :**

1. గోపనివహాము
2. శక్రాజ్ఞ
3. గోవర్ధనాద్రి

**ఊ. సంధి కార్యాలు :**

1. గోత్ర + అచలము = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం** : అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనపుడు వాని దీర్ఘములు ఏకాదేశమగును.

2. భువన + ఏక = వృద్ధిసంధి

   **సూత్రం** : అకారానికి ఏ, ఐలు పరమైనప్పుడు ఐ కారమును, ఓ, ఔలు పరమైనప్పుడు ఔ కారమును ఆదేశమగును.

3. ఆ + మేఘము = త్రికసంధి

   **సూత్రాలు :** 1. ఆ, ఈ, ఏలు త్రికములు.

   2. త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు.

   3. ద్విరుక్తంబగు హల్లు పరమైనపుడు ఆచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.

**ఋ. వికృతి రూపాలు :**

1. మొయిలు
2. దెస
3. దయ్యము
4. ఆన

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. పృథివి
2. భగ్నము
3. పక్షి
4. ప్రాణము

**ఎ. గణ విభజన :**

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| నిడుజ | డిదాకి | యొందుజ | ననేర | కయాక | టగ్రుస్సి | చెట్టుపల్ |

**ఏ. పద్యలక్షణం - చంపకమాల :**

1. చంపకమాల పద్యంలో నాలుగు పాదములుండును.
2. ప్రతి పాదములోను వరుసగా న, జ, భ, జ, జ, జ, ర అను గణాలు వస్తాయి.
3. 11వ అక్షరము యతి స్థానము.
4. ప్రాస నియమము కలదు. ప్రాస యతి చెల్లదు.

**ఐ. అలంకారాన్ని గుర్తించుట :**

**ఉత్ప్రేక్షాలంకారము :**

దిక్కులనే ఆడయేనుగుల గుంపు ఒక్కసారిగా కనిన పిల్లలు ఆకాశమంతా వ్యాపించాయా అన్నట్లు దట్టమైన మేఘాలు దిక్కుల చివర పుట్టి ఆకాశాన్ని కప్పివేశాయి.

**ఒ. అలంకార లక్షణం - ఉత్ప్రేక్షాలంకారం :**

ఉపమాన ధర్మసామ్యం చేత ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించినట్లయితే అది ఉత్ప్రేక్షాలంకారం.

# 3. ప్రవరుని స్వగతం

**అ. పర్యాయపదాలు :**

1. నెమలి, మయూరం, కేకి
2. పర్వతం, అద్రి, కొండ
3. చేయి, హస్తము, పాణి
4. నీరు, జలము, ఉదకము

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. గురుని దోషాలను కప్పిపుచ్చే స్వభావం కలవాడు (విద్యార్థి)
2. తిథి మొదలైన నియమములు లేక ఇంటికి భోజనమునకు వచ్చేవాడు
3. ధరణి యందలి దైవం (బ్రాహ్మణుడు)
4. తామరపూలకు చుట్టం (సూర్యుడు)

**ఇ. అర్థాలు :**

1. మంచు
2. మంచు పర్వతం
3. ఆకాశం
4. చెట్టు

**ఈ. నానార్థాలు :**

1. కొండ, చెట్టు, పాము
2. పట్టణం, ఇల్లు, శరీరం
3. చెయ్యి, కిరణం, తొండం
4. కులము, పాదము, పద్యపాదం

**ఉ. సమాస పదాలు :**

1. దైవకృతము
2. తోడునీడలు

**ఊ. సంధి కార్యాలు :**

1. మేన + అత్త = అకార సంధి

   **సూత్రం :** అత్తునకు సంధి బహుళముగానగు.

2. తుహిన + అద్రి = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘములు ఏకాదేశమగును.

3. కౌతుక + ఉద్ధతి = గుణసంధి

   **సూత్రం :** అకారానికి ఇ, ఉ, ఋలు పరమైనప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఏకాదేశమగును.

**ఋ. వికృతి రూపాలు :**

1. దయ్యం
2. నిచ్చలు

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. నిముషం
2. యాత్ర

**ఎ. గణ విభజన :**

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| తలమే | బ్రహ్మకు | నైననీ | నగమ | హత్యంబె | న్ననేని | య్యెడన్ |

**ఏ. పద్యలక్షణం – తేటగీతి :**

1. ఇందులో నాలుగు పాదాలుంటాయి.
2. ప్రతి పాదంలోను వరుసగా ఒక సూర్య గణం, రెండు ఇంద్ర గణాలు, రెండు సూర్య గణాలు మొత్తం ఐదు గణాలుంటాయి.
3. మొదటి గణం మొదటి అక్షరానికీ, నాలుగో గణం మొదటి అక్షరానికీ యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం లేదు.
5. ప్రాసయతి చెల్లుతుంది.

**ఐ. అలంకారాన్ని గుర్తించుట :**

ఇక్కడ "గొప్పవారితో కలిసి ఉండటం వల్ల అల్పులకు గౌరవం లభిస్తుంది" అన్న విశేషవాక్యాన్ని "పూలతో దారం కూడా తలకెక్కుతుంది గదా" అన్న సామాన్య విషయంతో సమర్థించడం జరిగింది. అందుచే ఇది అర్థాంతరన్యాసాలంకారం అయినది.

**ఒ. అలంకార లక్షణం – అర్థాంతరన్యాసాలంకారం :**

సామాన్య వాక్యాన్ని విశేష వాక్యం చేతగాని, విశేష వాక్యాన్ని సామాన్య వాక్యం చేతగాని సమర్థించి చెప్పినట్లయితే అది అర్థాంతరన్యాసాలంకారం.

# 4. సుభాషితాలు

**అ. పర్యాయపదాలు :**

1. హిమాద్రి, హిమాలయం
2. చేయి, హస్తం, కరం
3. నిజము, యథార్థము, సత్యము
4. స్నేహము, మైత్రి, నేస్తం

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. సుఖాన్ని కల్గించువాడు (శివుడు)
2. నీటికి నిలయం (సముద్రం)
3. కాంతిని కలుగజేయువాడు (సూర్యుడు)
4. ఒడ్డున ఒరసి ప్రవహించునది (నది)

**ఇ. అర్థాలు :**

1. సముద్రం
2. చెట్లు
3. నిజము
4. మేఘములు

**ఈ. నానార్థాలు :**

1. తల, పిప్పిలివేరు, సేనాగ్రము
2. స్వభావం, వింటినారి, యశము
3. జాతి, ఇల్లు, దేశం
4. పండు, ప్రయోజనం, లాభం

**ఉ. సమాస పదాలు :**

1. గంగాకూలంకష
2. ప్రియభాషలు
3. పొట్టకూడు

**ఊ. సంధి కార్యాలు :**

1. శీత + అద్రి = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘములు ఏకాదేశమగును.

2. కేలు + ఇదుట = ఉత్వ సంధి

   **సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమగునపుడు సంధి యగు.

3. పర + ఉపకారం = గుణసంధి

   **సూత్రం :** అకారానికి ఇ, ఉ, ఋ లు పరమైనప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఆదేశమగును.

**ఋ. వికృతి రూపాలు :**

1. గొనము
2. బాస

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. కులము
2. దీపము

**ఎ. గణ విభజన :**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| భ | ర | న | భ | భ | ర | వ |
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| ఎక్కడి | మంత్రతం | త్రముల | వెక్కడి | చక్రము | లేడపా | చికల్ |

**ఏ. పద్యలక్షణం – ఆటవెలది :**

1. నాలుగు పాదాలుంటాయి.
2. ఒక్కొక్క పాదంలో ఐదుగణాలు ఉంటాయి. ఒకటవ, మూడవ పాదాలలో మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలు వరుసగాను, రెండు, నాల్గు పాదాలలో ఐదు సూర్యగణాలుంటాయి. నాల్గవ గణం మొదటి అక్షరంతో యతిమైత్రి చెల్లుతుంది. ప్రాస నియమం లేదు. ప్రాసయతి వేయవచ్చు.

**ఐ. అలంకారాన్ని గుర్తించుట :**

ఇందులో మొదటి మూడు వాక్యాల భాగం విశేష విషయం. రెండవ వాక్యం సామాన్య విషయం. విశేషాన్ని సామాన్యంతో సమర్థించడం జరిగింది. అందువలన ఇది అర్థాంతరన్యాసాలంకారం.

**ఒ. అర్థాంతరన్యాసాలంకారం – లక్షణం :**

సామాన్య వాక్యాన్ని విశేష వాక్యం చేతగాని, విశేష వాక్యాన్ని సామాన్య వాక్యం చేతగాని సమర్థించి చెప్పినట్లయితే అది అర్థాంతరన్యాసాలంకారం.

# 5. సందేశం

**అ. పర్యాయపదాలు :**

1. పండుగ, పబ్బం, ఉత్సవం
2. చేప, మత్స్యము, ఝషము
3. యుద్ధము, సంగరము, ఆజి
4. వైరి, విరోధి, రిపు

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. మరణంతో కూడినది (యుద్ధం)
2. దుఃఖము మొదలైన దురవస్థల నుండి వినాశనం (కైవల్యం)

**ఇ. అర్థాలు :**

1. పుట్టుక
2. మోక్షం
3. బానిసత్వం
4. యుద్ధం

**ఈ. నానార్థాలు :**

1. ప్రయత్నం, కృషి, సేద్యం
2. సంసారం, పుట్టుక, ప్రాప్తి
3. పొట్టేలు, మేషరాశి, మేక
4. పండుగ, గ్రంథ భాగం

**ఉ. సమాస పదాలు :**

1. మాతృదుఃఖము
2. సమరోత్సాహము
3. మానరేఖా పరిపుష్టము

**ఊ. సమాసానికి ఉదాహరణ :**

1. జగచ్చరిత్ర
2. భారతజాతి

**ఋ. సంధి కార్యాలు :**

1. సమర + ఉత్సాహం = గుణసంధి

   **సూత్రం :** అకారానికి ఇ, ఉ, ఋ లు పరమైనప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఆదేశమగును.

2. అతి + ఉగ్రము = యణాదేశ సంధి

   **సూత్రం :** ఇ, ఉ, ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు క్రమంగా య, వ, ర లు ఆదేశమగును.

**ౠ. వికృతి రూపాలు :**

1. ముత్తి
2. నిచ్చలు
3. పబ్బము
4. చాగము

**ఎ. ప్రకృతి రూపాలు :**

1. శ్రీ
2. ప్రజ
3. రిక్త
4. ధర్మము

**ఏ. గణ విభజన :**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| భ | ర | న | భ | భ | ర | వ |
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| శ్రీగురి | యింవసం | గరము | సేయుcదు | త్రోయుcదు | మాతృదుః | ఖమున్ |

**ఐ. పద్యలక్షణం – ఉత్పలమాల :**

1. ఇందులో నాలుగు పాదాలుంటాయి.
2. ప్రతి పాదంలోను 20 అక్షరాలు ఉంటాయి.
3. ప్రతి పాదంలోను భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు ఉంటాయి.
4. 10వ అక్షరం యతిమైత్రి స్థానం.
5. ప్రాస నియమం ఉంటుంది.

**ఒ. ఆధునిక భాషలోకి మార్చుట :**

1. ఈ పరతంత్ర జీవనాన్ని ఎలా భరిస్తారు ?
2. మీ వ్యవసాయమే మీ వాల్లభ్యాన్ని గడించి పెట్టాలి.
3. ఆగ్రహం కొంచెం చూపినా ప్రయత్నమంతా వ్యర్థ మౌతుంది.

**ఓ. కర్తరి వాక్యాలుగా మార్చుట :**

1. మాతృదేశ దుఃఖాన్ని తొలగించారు.
2. మీరు మూడులోకాలను జయించారు.

# 6. ఓరుగల్లు

**అ. పర్యాయపదాలు :**

1. స్త్రీ, మహిళ, నారి
2. సమరం, యుద్ధం, రణము
3. పంకజం, పద్మం
4. శరీరము, మేను

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. రుద్రుని యొక్క భార్య (పార్వతి)
2. మరణం లేనివారు (దేవతలు)

**ఇ. అర్థాలు :**

1. స్త్రీ
2. స్త్రీ
3. కత్తి
4. శత్రువులు

**ఈ. నానార్థాలు :**

1. కావ్యకర్త, శుక్రుడు
2. రూపు, చక్కదనం
3. అడుగు, ప్రశ్నించు, యాచించు
4. యశం, సంబంధం

**ఉ. సమాస పదాలు :**

1. ధనరాశి
2. ఖడ్గలతిక
3. ఆపాదనఖము
4. సుకవియిల్లు

**ఊ. సమాసానికి ఉదాహరణ :**

1. పొట్టకూడు
2. మహాత్ముడు

**ఋ. సంధి పదాలు విడదీయుట :**

1. కనక + అభిషేకం
2. రూపు + ఎత్తి
3. పేరు + ఆశ
4. పుట్టిన + ఇల్లు

**ౠ. సంధి కార్యాలు :**

1. రుద్ర + అమ్మ = అకార సంధి

   **సూత్రం :** అత్తునకు సంధి బహుళము.

2. మహా + ఆత్ముడు = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనపుడు వాని దీర్ఘాలు ఏకాదేశ మగును.

**ఎ. వికృతి రూపాలు :**

1. కన్నె
2. ఱేడు
3. రూపు
4. చిచ్చు

**ఏ. ప్రకృతి రూపాలు :**

1. భారము
2. దృష్టి
3. కావ్యము
4. రాత్రి

**ఐ. అలంకారాన్ని గుర్తించుట :**

ఇందులో ఉపమేయమైన రుద్రమ్మకూ, ఉపమానమైన చండీశ్వరీదేవికి శత్రువుల రక్తాన్ని సెలయేరుగా పారించడంలో అభేదం చెప్పబడింది. కనుక ఇది రూపకాలంకారం.

**ఒ. రూపకాలంకారం – లక్షణం :**

ఉపమేయంతో ఉపమాన ధర్మాన్ని ఆరోపించడం లేదా ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పడం రూపకాలంకారం.

# 7. గీతాంజలి

**అ. పర్యాయపదాలు :**

1. ఊర్మి, వీచిక
2. దరి, ఒడ్డు, తటము
3. నభము, గగనము
4. సాగరము, కడలి, జలనిధి

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. చంద్రోదయం వలన వృద్ధి పొందేది (సాగరం)
2. స్వేచ్ఛావృత్తికి ఆధారమైనది (వ్యాపారం)

**ఇ. అర్థాలు :**

1. విశ్రాంతి లేకుండా
2. నిరాటంకంగా
3. ఒడ్డు
4. పగులు

**ఈ. నానార్థాలు**

1. యుద్ధము, ప్రళయము, చిన్నదోనె
2. మరణము, యముడు
3. తరంగం, అది, ప్రసిద్ధిని చెప్పేది
4. సంపద, ప్రయోజనము

**ఉ. సమాస పదాలు :**

1. భాగ్యరాశులు
2. అనంతము

**ఊ. సమాసానికి ఉదాహరణ :**

1. అసత్యం
2. సముద్రతీరం

**ఋ. సంధి కార్యాలు :**

1. గీత + అంజలి = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనపుడు వాని దీర్ఘములు ఏకాదేశ మగును.

2. నృత్యము + లు = లులనల సంధి

   **సూత్రం :** లు, ల, న లు పరమైనప్పుడు ఒకానొక చోట ముగాగంబునకు లోపంబును, తత్పూర్వ స్వరంబునకు దీర్ఘంబును విభాషనగు.

3. విడి + విడి = ఆమ్రేడిత సంధి

   **సూత్రం :** అందదుకు ప్రభృతులు యథాప్రయోగంబుగా గ్రాహ్యంబులు.

**ౠ. వికృతి రూపాలు :**

1. సంద్రము
2. దరి

**ఎ. ప్రకృతి రూపాలు :**

1. భాగ్యము
2. భగ్నము

**ఏ. అలంకారాన్ని గుర్తించుట :**

శిశువుకు ఉయ్యాల ఊపే తల్లివలె అలలు జోలపాటల్ని పాడుచున్నాయని చెప్పడం వల్ల ఇది ఉపమాలంకారం.

**ఐ. జాతీయాలు :**

1. అవిరామం– 'అవిరామం' అంటే ఆగటం. విరామం లేనిది అవిరామం. ఆగనిది, నిలుపలేనిది, విశ్రాంతి లేనిది అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడతారు.
2. విచ్చలవిడి – ఒక క్రమపద్ధతి లేకుండా ఇష్టం వచ్చినట్లుగా అనే అర్థంతో దీన్ని వాడుతారు.

**ఒ. సొంతవాక్యాలు :**

1. వరదలతో నదులు పొంగిపొర్లుతున్నాయి.
2. చేపల కోసం వలలు వేయడం సహజం.

# 8. తామసి

**అ. పర్యాయపదాలు :**

1. చీకటి, అంధకారము
2. ఆకాశం, గగనం, నింగి
3. నీలోత్పలము, నల్లకలువ
4. పొలము, కొండ, క్షేత్రము

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. ఎక్కువ తమస్సు కలది (రాత్రి)
2. నీళ్ళు కట్టి దున్నెడి ప్రదేశం (పొలం)
3. సమస్తమును ధరించునది (భూమి)
4. భూమిని ధరించునది (పర్వతం)

**ఇ. అర్థాలు :**

1. చీకట్లు
2. కొలను
3. ఒడ్డులు
4. రాత్రి

**ఈ. నానార్థాలు :**

1. విష్ణువు, కోతి
2. కన్ను, బాణము, రాగి
3. స్త్రీ, సాధ్వి, పార్వతి
4. కన్ను, నక్షత్రం, ముత్యము

**ఉ. సమాస పదాలు :**

1. వర్షధార
2. వెండికొండ
3. నల్లకలువలు
4. తారకాతరుణి

**ఊ. సమాసానికి ఉదాహరణ :**

1. ఇందీవరేక్షణ
2. కాంతిసౌధం

**ఋ. సంధి పదాలు విడదీయుట :**

1. నవ + ఆషాఢం
2. ఆట + ఆడు
3. చీకటి + ఇల్లు
4. దీప + ఆవళి

**ౠ. సంధి కార్యాలు :**

1. పరుగులు + ఎత్తు = ఉకార సంధి

   **సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి యగును.

2. మహా + అంధకారం = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనపుడు వాని దీర్ఘములు ఏకాదేశ మగును.

**ఎ. ప్రకృతి రూపాలు :**

1. శయ్య
2. మృగము
3. ఆకాశము
4. తీరము

**ఏ. వికృతి రూపాలు :**

1. చందురుడు
2. నిముసము
3. మొగము
4. వెన్నడు

**ఐ. గణ విభజన :**

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| ధరప | యికాలు | మోపిన | పుదార | ములైహ | రినీల | కాంతులన్ |

**ఒ. పద్యలక్షణం – సీసం :**

ఇందు నాలుగు పెద్ద పాదములుండును. ఒక్కొక్క పాదమునందు వరుసగా ఆరు ఇంద్ర గణములు, రెండు సూర్య గణములుండును. ఈ పాదములందలి మొదటి నాలుగు గణములు ఒక భాగముగాను, తరువాత నాలుగు గణములు మరొక భాగంగాను వ్రాయబడును. మొదటి గణము మొదటి అక్షరానికి మూడవ గణము మొదటి అక్షరంతోను, ఐదవ గణం మొదటి అక్షరానికి ఏడవ గణము మొదటి అక్షరంతోను యతిమైత్రి చెల్లును. ప్రాసయతి చెల్లుతుంది. ప్రాసనియమం లేదు. ఈ పద్యము తరువాత తేటగీతి పద్యముగాని, ఆటవెలది పద్యముగాని ఉండవలెను.

**ఓ. అలంకారాన్ని గుర్తించుట :**

ఇక్కడ చీకట్లను వర్షధారలతో పోల్చడం జరిగింది. అందువల్ల ఇది ఉపమాలంకారం.

**ఔ. ఆధునిక వచనంలోకి మార్చుట :**

1. చీకట్లు లోకానికి అందాన్ని కూర్చాయి.
2. దీపం మరు నిముషంలో నశిస్తుంది.

## 9. స్ట్రీట్ చిల్డ్రన్

**అ. పర్యాయపదాలు :**

1. రవి, భానుడు
2. నిశ, రాతిరి

**ఆ. వ్యుత్పత్త్యర్థం :**

1. నాశనం కానిది (ధర్మం, జీవాత్మ)

**ఇ. అర్థాలు :**

1. సంచలనం
2. వింతవస్తువు (అమూల్యమైనది)

**ఈ. నానార్థాలు :**

1. నెత్తురు, కుంకుమ, రాగి
2. క్షీరము, భాగము, రసము

**ఉ. సమాస పదాలు :**

1. ఆఖరిసమస్య
2. అనేకం

**ఊ. సంధి కార్యాలు :**

1. సూర్య + ఉదయం = గుణసంధి

   **సూత్రం :** అకారమునకు ఇ, ఉ, ఋలు పరమైనపుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఆదేశమగును.

2. ఎవరు + ఉన్నారు = ఉకార సంధి

   **సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి యగును.

**ఋ. వికృతి రూపాలు :**

1. అక్కరము
2. చట్టము

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. రాత్రి
2. భారము

**ఎ. జాతీయాలు :**

1. నమస్కరించు, దండం పెట్టు, వీడ్కోలు చెప్పు అనే అర్థాల్లో దీన్ని వాడుతారు.
2. పాలను త్రాగు, స్థిమితంగా కాలం గడుపు అనే అర్థాలున్న ఈ క్రియ బాల్యావస్థను తెలియజేస్తుంది.
3. బయటకు నెట్టు, బహిరంగపరచి అవమానించు, నష్టపరచు అనే అర్థాల్లో ఈ జాతీయాన్ని వాడుతారు.

**ఏ. సొంతవాక్యాలు :**

1. కష్టించి పండించిన పంట <u>చేజారిపోయింది</u>.
2. పేదలు వరదల్లో <u>చిక్కుపడిపోయారు</u>.

# గద్యభాగం

## 1. బొండుమల్లెలు

అ. **పర్యాయపదాలు :**

1. పుష్పము, సుమము
2. జలం, ఉదకం, పానీయం
3. కుమార్తె, తనయ
4. దుష్కృతము, అఘము

ఆ. **అర్థాలు :**

1. దారిద్ర్యం
2. సంపాదన
3. మానవత్వం లేకపోవడం
4. తోట

ఇ. **నానార్థాలు :**

1. మాసము, చంద్రుడు
2. బ్రహ్మ, తల్లికి తండ్రి, తండ్రికి తండ్రి
3. దుఃఖము, పాపము
4. ప్రియము, ఆయుధము, యజ్ఞము

ఈ. **సమాస పదాలు :**

1. మధ్యాహ్నము
2. నాలుగురోడ్లు
3. పట్టెడన్నం

ఉ. **సంధి కార్యాలు :**

1. తమరు + ఇచ్చిన = ఉకార సంధి

   **సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి యగును.

2. పరమ + ఆనందం = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములైన అచ్చులు పరమైనపుడు వాని దీర్ఘములు ఏకాదేశ మగును.

3. వస్తుంది + అని = ఇకార సంధి

   **సూత్రం :** క్రియాపదంబుల ఇత్తునకు సంధి వైకల్పికం బుగానగు.

ఊ. **వికృతి రూపాలు :**

1. రాతిరి
2. కడుపు

ఋ. **ప్రకృతి రూపాలు :**

1. ఖనిజము
2. ముఖము

ౠ. **ప్రత్యక్ష కథనం :**

తనతో ఇన్ని బేరాలు లేవని రచయిత అన్నాడు.

ఎ. **గీతగీచిన మాటను ప్రధానం చేయుట :**

ఎంతోమంది యువతులు ధరించారు నా మల్లెలు.

ఏ. **సంశ్లిష్ట వాక్యాలు :**

1. ఆ మల్లెలు ఎంతోమంది యువతులు ధరించి ఆనందించారు.
2. బొండు మల్లెలు వేసింది, పెంచింది, డబ్బుచేసింది తానే.

ఐ. **జాతీయాలు :**

1. తిండి, తిప్పలు లేక ఆకలిబాధతో ఉన్న వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో దీన్ని వాడతారు.
2. ఏదైనా ఒక సహాయాన్ని పొందదలచి తోటి వ్యక్తిని ప్రార్థించు విషయాన్ని తెలియజేయు సందర్భములో దీన్ని వాడతారు.

ఒ. **సొంతవాక్యాలు :**

1. కొందరు అమాయకుల శ్రమను దోపిడీ చేస్తారు.
2. పేదలు తిండిలేక పొట్ట వెన్నుకంటుకుపోయి దీనంగా ఉన్నారు.
3. సినిమాకు తీసికెళ్ళమని కొడుకు తండ్రి వెంట పడుతున్నాడు.
4. కొందరు మొహమాటం కోసం కాదనలేకపోతారు.

## 2. అంపకాలు

**అ. పర్యాయపదాలు :**

1. నేత్రం, నయనం, చక్షువు
2. కరం, హస్తం

**ఆ. అర్థాలు :**

1. మొండితనం 2. వ్యర్థం

**ఇ. నానార్థాలు :**

1. నేత్రం, బండిచక్రం
2. బాధ, విచారం, ఏడుపు

**ఈ. సమాస పదాలు :**

1. చిట్టాం ప్రాణం
2. ఏడుగంటలు

**ఉ. సంధి కార్యాలు :**

1. ఇది + అంతా = ఇకార సంధి

   **సూత్రం :** ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికంబు గానగు.

2. దీపము + లు = లులనల సంధి

   **సూత్రం :** లు, ల, నలు పరంబగునపుడు ఒకానొకచో ముగాగమంబునకు లోపంబును, తత్పూర్వ స్వరంబునకు దీర్ఘంబును విభాషనగు.

**ఊ. వికృతి రూపాలు :**

1. నిదుర 2. ప్రేముడి
3. దివ్వె 4. మొగము

**ఋ. ప్రకృతి రూపాలు :**

1. నీరము
2. అంబ
3. ఘంట
4. పేటీ

**ౠ. వ్యతిరేకార్థక వాక్యాలు :**

1. చిట్టాం మళ్ళీ బావురుమనలేదు.
2. అందరూ ఒక్కసారిగా మాట్లాడటం లేదు.

**ఎ. సంయుక్త వాక్యం :**

మాటల అలజడికి చిట్టి మేలుకున్నా కళ్ళు తెరవలేదు.

**ఏ. జాతీయాలు :**

1. రక్షింపవలసిన సమయంలో నిద్రపోకుండా అతిశ్రద్ధగా మెలకువతో ఉన్న స్థితిని చెప్పే సందర్భములో దీన్ని వాడతారు.
2. ఇద్దరు వ్యక్తుల మధ్య, రెండు వస్తువుల మధ్యగల విడదీయరాని సంబంధాన్ని గూర్చి చెప్పేటప్పుడు దీన్ని వాడతారు.

**ఐ. సొంతవాక్యాలు :**

1. మిత్రునికి కలిగిన ఆపదను చూచిన నాకు పట్టరాని దుఃఖం వచ్చింది.
2. దూరప్రాంతం నుంచి వచ్చిన కుమారుడిని చూచి తల్లి పెనవేసుకొని ఆనందించింది.

## 3. రిప్‌వాన్ వింకిల్

**అ. పర్యాయపదాలు :**

1. భయము, వెఱపు
2. రోగము, వ్యాధి, జబ్బు
3. జలధి, ఉదధి, సాగరం
4. అడవి, కాననం, విపినం

**ఆ. అర్థాలు :**

1. తీగ
2. పవిత్రత
3. పుండు
4. భవనాలు

**ఇ. నానార్థాలు :**

1. సంవత్సరం, మేఘము, అద్దము
2. నీడ, సూర్యుని భార్య, చీకటి
3. హేతువు, శకునము, గుర్తు
4. గుర్తు, టెక్కెము, లాంఛనం

**ఈ. సమాస పదాలు :**

1. వైద్యలోకం
2. నూరు సంవత్సరాలు
3. శైశవ దశ

**ఉ. సమాసానికి ఉదాహరణలు :**

1. నిద్రమత్తు
2. సుఖ నిద్ర

**ఊ. సంధి కార్యాలు :**

1. శత + అబ్దం = సవర్ణదీర్ఘ సంధి

**సూత్రం :** అ, ఇ, ఉ, ఋలకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘాలు ఏకాదేశ మగును.

2. అతి + అంత = యణాదేశ సంధి

**సూత్రం :** ఇ, ఉ, ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు క్రమముగా య,వ,రలు ఆదేశమగును.

**ఋ. వికృతి రూపాలు :**

1. చట్టము
2. సాయము

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. ఆహారము
2. నిమిషము

**ఎ. కర్తరి వాక్యాలు :**

1. డీప్ ఫ్రిజ్ నుండి అప్పుడే బయటికి తెచ్చిన ఆహారాన్ని సేవిస్తాడు.
2. అతి నవీన పద్ధతులపై నిర్మించి అత్యంత నవీన పరికరాలు అమర్చిన ఆదర్శ గృహమది.
3. అధునాతన భవనంలో రిప్‌వాన్ వింకిల్ ఉన్నాడు.
4. ఆ ఆదర్శ గృహాన్ని అత్యంత నవీన పరికరాలతో అమర్చారు.

**ఏ. జాతీయాలు :**

1. ఏదైనా శాశ్వతం అనుకున్నది మధ్యలోనే నశించడం. అనగా తాత్కాలికానందాన్ని పొందిన విషయాన్ని తెలియజేసేటప్పుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
2. అనుకోని ప్రమాదంలో ఏ వ్యక్తి అయినా మరణించాడనే విషయాన్ని తెలియజేసే సందర్భములో ఈ జాతీయాన్ని వాడుతారు.

**ఐ. సొంతవాక్యాలు :**

1. మానవ జీవితంలో శైశవదశ ఎంతో మధురమైంది.
2. జీతాలు పెంచలేదని కార్మికులు సమ్మెకు సమకట్టారు.
3. తాడిని తన్నేవాడు ఒకడుంటే వాడి తలదన్నేవాడు మరొకడుంటాడు.

## 4. చేనేత దృక్పథం

**అ. పర్యాయపదాలు :**

1. ఆహారం, భోజనం, గ్రాసం
2. స్త్రీ, వనిత, మహిళ
3. కోరిక, వాంఛ
4. పండుగ, జాతర, తిరునాళ్ళు

**ఆ. అర్థాలు :**

1. బోధించడం
2. సంపాదన
3. పద్ధతి
4. పొగాకు

**ఇ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. దేవుడులేడని వాదించేవారు (నాస్తికులు)
2. ఏడురోజుల ఉత్సవం (వారం)

**ఈ. నానార్థాలు :**

1. సమయం, నలుపు, చావు
2. ఏడు రోజుల కాలం, సమూహం
3. వృత్తి, చేయుట, సెలవు
4. పండుగ, వేడుక, ఉల్లాసం

**ఉ. సమాస పదాలు :**

1. ప్రత్యక్షం
2. యథావిధి
3. దయావర్షం
4. ఆంధ్రదేశం

**ఊ. పదాలను విడదీయుట :**

1. అయః + మయం
2. పద + అర్థం
3. వార + ఉత్సవం
4. దిక్ + భ్రాంతి

**ఋ. సంధి కార్యాలు :**

1. యంత్ర + ఉత్పత్తి = గుణసంధి

 **సూత్రం :** అకారమునకు ఇ, ఉ, ఋ లు పరమైనప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఆదేశమగును.

2. దివ్యము + ఐన = వృద్ధి సంధి

 **సూత్రం :** అకారమునకు ఏ, ఐలు పరమైనప్పుడు ఐ కారమును, ఓ, ఔలు పరమైనప్పుడు ఔ కారము ఆదేశమగును.

**ఋ. ప్రకృతి రూపాలు :**

1. లక్ష్మి
2. కులము
3. వర్ణము
4. భాష

**ౠ. వికృతి రూపాలు :**

1. దీపం
2. బాస
3. వన్నె
4. వెనకయ్య

**ఎ. అలంకారాన్ని గుర్తించుట :**

1. చేనేత పనివాళ్ళను ఎలుకలతో పోల్చడం వలన ఇందులో ఉపమాలంకారం ఉంది.
2. దయ యందు వర్ష ధర్మాన్ని ఆరోపించడం వలన ఇందులో రూపకాలంకారం ఉంది.

**ఏ. రూపకాలంకారం - లక్షణం :**

ఉపమేయమునందు ఉపమాన ధర్మాన్ని ఆరోపించడం లేదా ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పటం రూపకాలంకారం.

**ఐ. వ్యతిరేకార్థక వాక్యం :**

ప్లాస్టిక్ సామాన్ల ఉత్పత్తి పెరిగిపోవడం లేదు.

**ఒ. గీతను ప్రధానం చేసి వాక్యాన్ని తిరగరాయడం :**

చేనేత పనివాళ్ళు ఎలుకల్లా మాడిపోతున్నారు తిండిలేక.

**ఓ. జాతీయాలు :**

1. సమాజంలోని కట్టుబాట్లను లెక్కచేయక ఇష్టమొచ్చిన రీతిలో సంచరించడం అనే విషయాన్ని తెలియజేసే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.
2. తమ అవసరమై కొంతకాలంపాటు అందరూ కలిసి ఉండి ఆ అవసరం తీరిన వెంటనే ఎవరికి వారు విడిపోయారు అని చెప్పేటప్పుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
3. అసంఖ్యాకంగా ఉన్న వ్యక్తులను గూర్చి గాని, వస్తువులను గూర్చి గాని తెలియజేసే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

**ఔ. సొంతవాక్యాలు :**

1. విద్యార్థులు మంచి అలవాట్లను అలవరచుకోవాలి.
2. చీకట్లో ఇల్లంతా అయోమయంగా ఉంది.
3. దేశంలో రాజకీయ పార్టీలు తామరతంపరగా పుడుతున్నాయి.
4. ప్రస్తుతం కూరగాయల ధరలు యథాప్రకారంగా ఉన్నాయి.

# 5. వదరుబోతు

**అ. పర్యాయపదాలు :**

1. రణం, యుద్ధం
2. మెత్తనిది, సుకుమారము
3. శరీరం, దేహం, తనువు
4. హద్దు, ఎల్ల

**ఆ. అర్థాలు :**

1. తొందర 2. యువతులు
3. హద్దు 4. నోరు

**ఇ. నానార్థాలు :**

1. వాన, సంవత్సరం
2. పండు, లాభం, ఫలితం
3. తగినది, వెల లేకుండా లభించేది
4. మనోహరం, నచ్చు

**ఈ. సమాస పదాలు :**

1. భాగ్యాయత్తము
2. ప్రముఖపాత్ర
3. స్వాతంత్ర్య కాంక్ష

**ఉ. సమాసానికి ఉదాహరణ :**

1. అనుకూలము 2. నలుదిక్కులు

**ఊ. సంధి కార్యాలు :**

1. కవి + ఇంద్రులు = సవర్ణదీర్ఘ సంధి

**సూత్రం :** అ, ఇ, ఉ, ఋలకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘములు ఏకాదేశమగును.

2. అతి + అద్భుతము = యణాదేశ సంధి

**సూత్రం :** ఇ, ఉ, ఋలకు అసవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు క్రమంగా య, వ, ర లు ఆదేశమగును.

3. తాము + ఒక్కరు = ఉకార సంధి

**సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు సంధి యగును.

**ఋ. వికృతి రూపాలు :**

1. దమ్మము 2. చాగము

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. కార్యము 2. అద్భుతము

**ఎ. ఆధునిక వచనంలోకి మార్చుట :**

1. స్వాతంత్ర్యకాంక్ష ఇప్పుడు శాఖోపశాఖలుగా పుంఖానుపుంఖములుగా పాకుతోంది.
2. ఈ వ్యాసకర్తలకి ఆ కొందరిలో చేరడానికి అధికారం ఉంది.
3. తక్కిన వాటితో పాటు అది కూడా పండుతుంది.
4. కొందరు ఉపన్యాసాల మూలంగా ఆ పని చేస్తారు.
5. స్వాతంత్ర్యం అనగా స్వరాజ్యం అని మాత్రమే కాదు.

**ఏ. వ్యతిరేకార్థక వాక్యం :**

వదరుబోతు అనంతపురమందు జన్మించలేదు.

**ఐ. కర్తరి వాక్యంలోకి మార్చుట :**

వీటిని రచించి ఇంచుమించుగా పదిహేను సంవత్సరాలు గడిచాయి.

**ఒ. సంశ్లిష్ట వాక్యంగా మార్చుట :**

ఎందరో దేశభక్తులు తమ ధన, మాన ప్రాణాలను కోల్పోయి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు.

**ఓ. సంయుక్త వాక్యంలోకి మార్చుట :**

1. వీరు పొమ్మనువారుకాదు, పొగపెట్టువారు.
2. అది స్వామివారి విలాస ప్రెస్సు అన్ని పనులకు అదే ఆధారం.

**ఔ. జాతీయాలు :**

1. ఒకదాని వెంబడి ఒకటి పరంపరగా అన్న సందర్భంలో దీన్ని వాడుతారు.
2. తానుగా పొమ్మని చెప్పలేక పరోక్షంగా వేరొక కారణంతో ఇతరులను తనకు తానే వెళ్ళేటట్లు చేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
3. గంగను దివి నుండి భువికి తేవడంలో భగీరథుడు ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని విజయం సాధించినట్లు. ఒక పనిని సాధించడంలో కల్గిన అనేక ఆటంకాలను ఎదిరించి ఫలితం పొందితే ఆ ప్రయత్నాన్ని భగీరథ ప్రయత్నం అంటారు.

**అం. సొంతవాక్యాలు :**

1. రాష్ట్రమంతా ఇంచుమించు వర్షశాతం బాగుంది.
2. ప్రభుత్వ పథకాలను అధికారులు కట్టుదిట్టంగా అమలుచేయాలి.
3. రాజకీయ నాయకులు పుంఖానుపుంఖములుగా వాగ్దానాలు చేస్తారు.

# 6. రంగస్థలంపై సమయస్ఫూర్తి

**అ. పర్యాయపదాలు :**

1. భీతి, వెఱపు
2. నేత్రం, నయనం, అక్షి
3. విల్లు, చాపం, కోదండం
4. వెన్నుడు, మాధవుడు

**ఆ. అర్థాలు :**

1. ఆటంకం
2. బాధ
3. తోడ్పాటు
4. ఆకు

**ఇ. నానార్థాలు :**

1. ఆకు, సేన, దట్టము
2. విష్ణువు, అర్జునుడు, వ్యాసుడు
3. చెఱుపు, అల, ఓటమి
4. అమ్మ, ఆవు పొదుగు

**ఈ. సమాస పదాలు :**

1. నాటక ప్రదర్శన
2. ఇనుపతీగ
3. బలాఢ్యులు

**ఉ. సమాసానికి ఉదాహరణ :**

1. కథానుగుణ్యం
2. అన్నదమ్ములు

**ఊ. సంధి కార్యాలు :**

1. రస + ఆభాస = సవర్ణదీర్ఘ సంధి

**సూత్రం :** అ, ఇ, ఉ, ఋలకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘములు ఏకాదేశ మగును.

2. భయము + పడు = పడ్వాది సంధి

**సూత్రం :** పడ్వాదులు పరంబగునపుడు 'ము' వర్ణము నకు లోపపూర్ణబిందువులు విభాషనగు.

3. ప్రధాన + ఉద్యోగి = గుణసంధి

**సూత్రం :** అకారమునకు ఇ, ఉ, ఋలు పరమగు నపుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఆదేశ మగును.

**ఋ. వికృతి రూపాలు :**

1. తలము
2. వేసము

**ౠ. ప్రకృతి రూపాలు :**

1. ప్రాంతము
2. సత్త్వము

**ఎ. ఆధునిక వచనంలోకి మార్చుట :**

1. అట్లా బిత్తరపోతావెందుకు ?
2. రాయి, రప్పా కాలికి తగులుతుంటాయి.

**ఏ. గీతగీచిన మాటను ప్రధానం చేయడం :**

చెవిలో ఊదాడు ప్రాంప్టరు.

**ఐ. కర్తరి వాక్యం :**

ఆ పద్యం పూర్తి కాకముందే పై కప్పీలో ఇరుక్కున్న తీగెను సవరించారు.

**ఒ. జాతీయాలు :**

1. అభివృద్ధికి ఆటంకాన్ని కల్గించిన సంఘటనను గూర్చి తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
2. పాదాల నుండి శిరసుదాకా అని అర్థం. అనగా ఒక విషయం వలన కలిగిన స్పందన ఎక్కువగా ఉన్నప్పుడు "ఆపాదమస్తకం" అనే జాతీయాన్ని వాడుతారు.

**ఓ. సొంతవాక్యాలు :**

1. వాజ్‌పేయి కొంతకాలం ఆపద్ధర్మ ప్రధానిగా ఉన్నారు.
2. రాష్ట్రంలో రాజకీయ విభేదాలు పరాకాష్ఠ దశకు చేరుకున్నాయి.
3. నగరంలోని నాటక ప్రదర్శన రసాభాసంగా మారింది.

# 7. నా విషయం

అ. **పర్యాయపదాలు :**

1. వివాహం, పరిణయం
2. పట్టణం, పురం, పురి
3. అమ్మాయి, చిన్నది
4. ధనం, సొమ్ము, సొత్తు

ఆ. **వ్యుత్పత్త్యర్థాలు :**

1. తెలిసికోవాలనే కోరిక
2. మంగళసూత్రం లేనిది (విధవరాలు)

ఇ. **అర్థాలు :**

1. మృదుత్వం 2. వియోగం
3. స్వభావం 4. అద్దము

ఈ. **నానార్థాలు :**

1. అభిప్రాయం, స్వభావం
2. ముడి, కలయిక
3. వాసన, గంధకము
4. జలము, కన్నీరు

ఉ. **సమాస పదాలు :**

1. శస్త్ర చికిత్స 2. అపనమ్మకం
3. పసిపిల్ల 4. అసత్యం

ఊ. **సంధి పదాలు విడదీయుట :**

1. మహా + అరణ్యం
2. నేను + ఒక
3. పద్యము + లు
4. గొంతు + ఎత్తి

ఋ. **వికృతి రూపాలు :**

1. మరియాద 2. విద్దె

ౠ. **ప్రకృతి రూపాలు :**

1. సాక్షి 2. స్త్రీ

ఎ. **ఆధునిక భాషలోకి మార్చుట :**

నా జీవితంలో అది ఒక సువర్ణావకాశం.

ఏ. **ప్రత్యక్ష కథనం :**

జైల్లో ఖైదీలందరికి కవర్లిచ్చినప్పుడు – "నాకెవరున్నారు? నేను ఎవరికి కావాలి ?" అని లక్ష్మీబాయి కుమిలిపోయింది.

ఐ. **గీతగీచిన మాటను ప్రధానం చేయడం :**

1. నా జీవితంలో ఒక సువర్ణావకాశం అది.
2. శారదానికేతనంలో లక్ష్మీబాయిని చేర్చుకుంటామని లక్ష్మీనారాయణ అన్నారు.
3. నేను నాలుగవ తరగతిదాకా చదువుకున్నాను మా ఊళ్ళో.

ఒ. **కర్తరి వాక్యాలు :**

1. ఈ ప్రపంచంలో ధనికులుగా పుడితే కొన్ని సమస్యలు వాటంతటకవే పరిష్కారమౌతాయనుకుంటాను.
2. అతని చెల్లెలుగా పరిచయమైన నా ఇంటిపేరు అదేగా వ్రాయమన్నారు నిర్వాహకులు.

ఓ. **సంశ్లిష్ట వాక్యాలు :**

1. నేను ఘటకేశ్వరంలో పుట్టి పెరిగాను.
2. నేను గుంటూరు వచ్చి శారదానికేతనంలో చేరాను.

ఔ. **సంయుక్త వాక్యాలు :**

1. నాలో చురుకుదనం, జిజ్ఞాస ఉంది.
2. మా టీచరుకి నాపై ఎనలేని సానుభూతి, ప్రేమ ఉండేది.

అం. **జాతీయాలు :**

1. ఆరునూరగుట అసంభవం. కనుక అసంభవమైన విషయం సంభవం కావచ్చేమోగానని ప్రస్తుత విషయం జరుగదు అని చెప్పేటప్పుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
2. అట్టుగా వేయబడిన పదార్థం అంతా వేడితో ఉడికి పోయినట్లుగా ఒక సంఘటన అందరినీ కల్లోల పరిచిందని చెప్పేటప్పుడు ఈ జాతీయాన్ని వాడుతారు.

అః. **సొంతవాక్యాలు :**

1. ఇప్పటికీ కాశ్మీర్ ప్రాంతం తీవ్రవాదులతో అట్టుడికి పోతుంది.
2. రాము తరగతిలో పుస్తకాలపురుగుగా ఉంటాడు.
3. మనం ఎదుటివారి తప్పులను వేలెత్తి చూపకూడదు.

# 8. ఊతపదాలు - వ్యర్థపదాలు

**అ. పర్యాయపదాలు :**

1. ఏనుగు, దంతి, హస్తి
2. అడవి, విపినం
3. యతి, ముని
4. పర్వతం, కొండ, అద్రి

**ఆ. వ్యుత్పత్త్యర్థాలు :**

1. అన్ని ప్రాణులయందు సమభావన కలవాడు (స్నేహితుడు)
2. నరులను పాలించువాడు (రాజు)

**ఇ. అర్థాలు :**

1. గొప్ప
2. వీణ
3. బిడ్డ
4. ఆధారం

**ఈ. నానార్థాలు :**

1. కాంతి, సూర్యకిరణం
2. ప్రభువు, చంద్రుడు, క్షత్రియుడు
3. భూమి, దాది
4. అనురాగం, సంతోషం, కోపం

**ఉ. సమాస పదాలు :**

1. వ్యర్థపదాలు
2. ఏడు దీవులు

**ఊ. సమాసాలకు ఉదాహరణ :**

1. ధర్మతత్త్వము
2. కూరగాయలు

**ఋ. సంధి కార్యాలు :**

1. కవి + ఈశ్వరులు = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋలకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘములు ఏకాదేశ మగును.

2. పూర్ణ + ఉదయం = గుణసంధి

   **సూత్రం :** అకారమునకు ఇ, ఉ, ఋలు పరమగు నప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఆదేశ మగును.

3. పద్య + అంతాలు = సవర్ణదీర్ఘ సంధి

   **సూత్రం :** అ, ఇ, ఉ, ఋలకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘములు ఏకాదేశ మగును.

**ౠ. వికృతి రూపాలు :**

1. సందియం
2. గారవం

**ఎ. ప్రకృతి రూపాలు :**

1. విద్య
2. ప్రతిజ్ఞ

**ఏ. వ్యతిరేకార్థక వాక్యాలు :**

1. రాము నిన్న రాలేదు.
2. కృష్ణ ఉద్యోగం చెయ్యడంలేదు.
3. నువ్వు బాగుపడవు.

**ఐ. జాతీయాలు :**

1. ఎక్కువగా ప్రజలు ఒకచోట చేరిన సందర్భాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
2. ఏదైనా ఒక కళ ఒక ప్రాంతానికి చెందిన వారసత్వ సంపదగా తెలియజేయు సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

**ఒ. సొంతవాక్యాలు :**

1. రైతులు ఈ రోజుల్లో యంత్రాలను <u>వాడుకచేస్తున్నారు</u>.
2. కూచిపూడి నాట్యకళకు <u>ఉనికిపట్టు</u>.
3. నెహ్రూ ఉత్తమ రాజకీయవేత్తగా <u>పేరు గడించాడు</u>.

# 9. అంబేద్కర్ వ్యక్తిత్వం

**అ. పర్యాయపదాలు :**

1. సువాసన, పరిమళం
2. మెత్తనిది, సుకుమారమైంది
3. నక్షత్రం, చుక్క
4. పెళ్ళి, పరిణయం

**ఆ. అర్థాలు :**

1. కనిపించు
2. వరుస
3. దాటి
4. వ్యక్తిత్వం

**ఇ. నానార్థాలు :**

1. సమయం, నలుపు, చావు
2. జ్ఞాపకం, ధర్మశాస్త్రం
3. ధాత, పని, ఆజ్ఞ
4. పని, ధాతువు యొక్క అర్థం, చికిత్స

**ఈ. సమాస పదాలు :**

1. సంస్కృతీ సౌరభాలు
2. అపూర్వము
3. ఆత్మ గౌరవం
4. క్రొత్త అర్థాలు

**ఉ. సంధి కార్యాలు :**

1. చతుర + ఉక్తులు = గుణసంధి

   **సూత్రం :** అకారమునకు ఇ, ఉ, ఋలు పరమైనప్పుడు వరుసగా ఏ, ఓ, అర్‌లు ఆదేశమగును.

2. వచ్చిన + అప్పుడు = అకార సంధి

   **సూత్రం :** అత్తునకు సంధి బహుళము.

**ఊ. వికృతి రూపాలు :**

1. దిటము
2. పొత్తము

**ఋ. ప్రకృతి రూపాలు :**

1. గుణము
2. కార్యము

**ౠ. ఆధునిక వచనంలోకి మార్చుట :**

ఆయనకు జీవితంలో వినోదము, విశ్రాంతి లేవు.

**ఎ. పరోక్ష కథనం :**

1. తాను కఠినుడని అందరూ అంటారని, నిజానికి తాను చాలా శాంత స్వభావం కలవాడని తనను గురించి చెప్పుకున్నాడు.
2. ఆయన సౌమ్యంగా అమ్మా అంటూ, అలా చేయవద్దనీ, తనకు అలాంటివి ఇష్టం ఉండవనీ, తన కాళ్ళు ముట్టుకోవద్దనీ వారించేవాడు.

**ఏ. గీతగీచిన పదానికి ప్రాధాన్యమిస్తూ తిరగరాయడం :**

1. ఆ పుస్తకాల గురించి అమితంగా బాధపడ్డారు అంబేద్కర్.
2. పదిమందిలో ఉన్నా ఏకాగ్రతతో చదువుకుంటూ కూర్చుండిపోగల వ్యక్తి అంబేద్కర్.

**ఐ. సంశ్లిష్ట వాక్యం :**

అంబేద్కర్ వేకువనే లేచి వ్యాయామం చేసేవాడు.

**ఒ. సంయుక్త వాక్యం :**

అంబేద్కర్ కార్యవాది, క్రియాశీలి.

**ఓ. జాతీయాలు :**

1. ఏదైనా ఒక విషయంపై ఎదుటివ్యక్తిని, తోటివ్యక్తి బాధించాల్సివచ్చిన సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.
2. ఒకదానిని చూసి మిక్కిలిగా నవ్విన విషయాన్ని తెలియ జేసే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

**ఔ. సొంతవాక్యాలు :**

1. సోమరిపోతులు నిద్రాహారాలతో కాలక్షేపం చేస్తారు.
2. రాక్షసులు అట్టహాసం చేస్తూ ఉంటారు.
3. తల్లి కుమారుడిని మంచి మాటలతో నచ్చజెప్పుతోంది.

★ ★ ★ ★ ★